క్లుప్తంగా...

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బండ్లగూడ: హిమాయత్‌నగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో పలు ఫీడర్లలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం విధిస్తున్నట్లు ఏఈ శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. హైదర్షాకోట్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వేంకటేశ్వర కాలనీ, డైమండ్ వ్యాలీ, ప్రశాంత్‌నగర్, బృందావన్ కాలనీ, పావనీ హార్మోనీ, బండ్లగూడ గ్రామం, తిరుమల గార్డెన్, భాగ్యనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి 6 గంటల వరకు రాధానగర్, కె.కె.కన్వెన్షన్, పద్మశ్రీహిల్స్, నర్సారెడ్డి కాలనీ తదితర ప్రాంతాల్లో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామన్నారు.

'వేస్ట్ టు వండర్' పోటీలు

మణికొండ: పనికిరాని వస్తువుల నుంచి నూతన వస్తువును తయారు చేసే పోటీల్లో పాల్గొనాలని నార్సింగి మున్సిపాలిటీ శానిటేషన్ ఇన్‌చార్జి లచ్చిరాం కోరారు. సెప్టెంబర్ 22 నుంచి 28వ తేదీ ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని యువత, పాఠశాల విద్యార్థులు, ప్రజలు పాల్గొనవచ్చన్నారు. పోటీల్లో పాల్గొనే వారు మున్సిపల్ కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. వివరాలకు 9121521904.

విద్యార్థులకు బస్సుపాస్‌ల అందజేత

రాజేంద్రనగర్: బుద్వేల్‌లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు కొండా లక్ష్మణ్ హార్టికల్చర్ యూనివర్సిటీ నాన్ టీచింగ్ అధ్యక్షుడు పోతురాజు యాదయ్య బస్సుపాస్‌లను అందజేశారు. మొత్తం 150 మంది విద్యార్థులకు ఆయన పాసులను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆర్టీసీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా రూట్‌పాస్‌లను అందిస్తుందన్నారు. 25 కిలోమీటర్ల దూరం ఈ పాసు వర్తిస్తుందన్నారు. ఈ పాస్‌కు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు డబ్బులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ డబ్బును సైతం కొందరు విద్యార్థులు చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నారని, విషయం తెలిసి తానే విద్యార్థులందరికీ డబ్బులు చెల్లించి పాస్‌లను అందించానన్నారు.

ఎయిర్‌పోర్టు సందర్శన


అధికారులతో మాట్లాడుతున్న అంజనా పన్వర్

శంషాబాద్: కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వశాఖకు చెందిన సఫాయి కర్మచారి వైస్ చైర్మన్ అంజనా పన్వర్ శంషాబాద్ విమానాశ్రయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్టు ఉన్నతాధికారులు ఆమెకు స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టులో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులతో ఆమె మాట్లాడారు. వివిధ సంస్థలు, ప్రభుత్వం నుంచి వారికి అందుతున్న సంక్షేమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. భద్రత, లైంగిక వేధింపులు, ఆరోగ్యం తదితర అంశాలపై కార్మికులతో తరచూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల అరెస్ట్

రాజేంద్రనగర్: పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని కోరుతూ.. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం తలపెట్టిన చలో కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ పోలీసులు అడ్డుకున్నారు. శుక్రవారం ఉదయం ఎమ్మార్పీఎస్ నాయకులు డాక్టర్ జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి ర్యాలీగా తరలివెళ్లేందుకు సిద్ధం కాగా.. పోలీసులు వారిని అడ్డుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, పోలీసులకు మధ్య వాగ్వాదం తోపులాట చోటు చేసుకుంది. ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ.. శాంతియుతంగా తాము కలెక్టరేట్ కార్యాలయానికి తరలి వెళ్తుండగా.. పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేయడం దారుణమన్నారు. అరెస్ట్ చేసిన నాయకులను సాయంత్రం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు.

పంటను తొలగించి రోడ్డు.. కేసు నమోదు

శంషాబాద్ రూరల్: దౌర్జన్యంగా పొలంలోకి ప్రవేశించి గులాబి తోటను తొలగించడంతో పాటు అక్రమంగా రోడ్డు వేసిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ ఏ.శ్రీధర్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని గొల్లపల్లి శివారులో సయ్యద్‌గూడ రెవెన్యూలోని సర్వే నంబరు 24/36లో స్థానికులు గోపాల్‌తో పాటు వారి సోదరుడికి వారసత్వంగా వచ్చిన 6 ఎకరాల పొలం ఉంది. ఇందులో గులాబీతోట సాగు చేస్తున్నారు. శుక్రవారం గొల్లపల్లికి చెందిన స్థానిక కౌన్సిలర్ చెన్నం అశోక్‌తో పాటు చెన్నం జగ్జీవన్, చిక్కిరి ప్రవీణ్, కొడిగంటి నరేందర్‌రెడ్డి అనుచరులతో కలిసి అక్రమంగా పొలంలోకి ప్రవేశించి జేసీబీతో చదును చేసి రోడ్డు వేశారని బాధితులు వాపోయారు. మా భూమిలో ఎందుకు రోడ్డు వేస్తున్నారని ప్రశ్నిస్తే దాడి చేసి దుర్భాషలాడటంతో పాటు బెదిరించారన్నారు. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎట్టకేలకు 'మార్గం' సుగమం

సుమారు 30 ఏళ్లకు పైగా ఆ రోడ్డు అస్తవ్యస్తంగానే ఉంది. నిత్యం బురద లేదా మట్టి.. డ్రైనేజీ నీటితో అడుగుతీసి అడుగు వేయలేని దుస్థితి ఆ రహదారిది.. వినాయక నిమజ్జనం, బతుకమ్మ ఉత్సవాలు.. మున్సిపాలిటీలో ప్రధానమైన కాముని చెరువు రహదారి దుస్థితికి ఎట్టకేలకు మోక్షం లభించింది. ప్రజాప్రతినిధుల చొరవతో ఎట్టకేలకు ప్రస్తుతం మార్గం సుగమమైంది.

- ఏళ్లుగా అస్తవ్యస్తంగా ఉన్న కాముని చెరువు రోడ్డు
- రూ. 35 లక్షలతో నూతన సీసీరోడ్డు


కాముని చెరువు పూర్తి చేసిన సీసీరోడ్డు

శంషాబాద్: పట్టణానికి ముఖద్వారంగా ఉన్న కాముని చెరువుకు ఉన్న ప్రధాన రహదారిది. అన్నపూర్ణ హోటల్ నుంచి చెరువు వరకు ఉన్న ఈ రహదారి గుండానే జాలర్లు, వినాయకుల నిమజ్జనం, బతుకమ్మ ఉత్సవాల వేళ ప్రజలు నిత్యం సమస్యలు ఎదుర్కొనే వారు. సమీపంలో ఉన్న హోటళ్ల మురుగునీరంగా ఈ రహదారుల్లోనే చేరేంది. దీంతో కాముని చెరువు రహదారి అంటేనే ప్రజలు భయపడిపోయేవారు.



ప్రజాప్రతినిధి చొరవతో..

ఏళ్లుగా ఈ రహదారి దుస్థితిపై గతంలో తాత్కాలిక పనులు చేపట్టినా ఎప్పుడూ శాశ్వత రోడ్డు వేయడానికి చొరవ తీసుకోలేదు. ప్రస్తుత కౌన్సిలర్ విజయలక్ష్మి రహదారి దుస్థితిని పలుమార్లు మున్సిపాలిటీ సమావేశాల్లో వివరించి రోడ్డును మంజూరు చేయించారు. దీనికి హోటళ్ల నుంచి వచ్చే మురుగు కూడా ప్రత్యామ్నాయ మార్గాలో కాముని చెరువులోకి చేరకుండా చర్యలు తీసుకున్నారు. చెరువు వైపు వెళ్లే రహదారిని బాగుచేయించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ కూడా ప్రత్యేక శ్రద్ధను కనబర్చడంతో మొత్తంమీద మున్సిపాలిటీ అధికారులు రూ. 35 లక్షల నిధులతో అన్నపూర్ణ చౌరస్తా నుంచి చెరువు సమీపం వరకు సీసీ రోడ్డు పనులు పూర్తి చేశారు. మరో మూడు రోజుల్లో జరగనున్న వినాయక నిమజ్జనాలకు ఈ రహదారి సిద్ధంగా మారింది. దీంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కృతజ్ఞతలు..



రహదారి దుస్థితిపై పరిష్కరించేందుకు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ శ్రద్ధ చూపించి పరిష్కరించేందుకు నిధులు విడుదల చేయించారు. దీంతో ప్రస్తుతం సీసీ రోడ్డు పూర్తయింది. వినాయక నిమజ్జనాల వేళ అసౌకర్యం కలగకుండా ఉంది. గతంలో ఉత్సవాల వేళ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

– విజయలక్ష్మి, కౌన్సిలర్ 8 వార్డు

దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్నాం



ప్రజలు ఎదుర్కొంటున్న అనేక మౌలిక సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. ప్రధానంగా ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాం. దీనిలో భాగంగానే కాముని చెరువుకు సీసీరోడ్డు పూర్తి చేయించాం. పట్టణంలో అనేక సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనిచేస్తున్నాం.

– సుష్మ, శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్

పౌష్టికాహార పంపిణీని అడ్డుకున్న అంగన్‌వాడీలు

రాజేంద్రనగర్: అంగన్‌వాడీ సెంటర్ టీచర్లు, ఆయాలు సమ్మె చేస్తున్న నేపథ్యంలో శివరాంపల్లిలోని అంగన్‌వాడీ సెంటర్ వద్ద అధికారులు పోలీసుల సాయంతో పౌష్టికాహారాన్ని పంపిణీ చేసేందుకు యత్నించడంతో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఆందోళనకు దిగారు. గండిపేట్, రాజేంద్రనగర్ మండలాలకు చెందిన అంగన్‌వాడీ సిబ్బందితో పాటు సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు వారికి మద్దతు తెలిపి ఆందోళనలో పాల్గొన్నారు. దీంతో సీడీపీఓ అధికారులు స్పందించి పంపిణీని నిలిపేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సంఘం నాయకులు సుమలత, ఇందిరా, మాధవి, మీనా, జ్యోతిలు మాట్లాడుతూ.. ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చేందుకు సమ్మె కొనసాగుతుందన్నారు. అప్పటి వరకు అంగన్‌వాడీ సెంటర్లలో పూర్తిగా మూసి ఉంటాయని స్పష్టం చేశారు.

అంగన్‌వాడీల ధర్నా

శంషాబాద్: ఉద్యోగాలను క్రమబద్ధీకరించడంతో పాటు వేతనాలు పెంచాలని అంగన్‌వాడీ టీచర్లు చేపడుతున్న సమ్మె 12వ రోజుకు చేరుకుంది. శుక్రవారం వారు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి అంగన్‌వాడీలు చేస్తున్న నిరసనలను ప్రభుత్వం అడ్డుకోవడంతో పాటు లాఠీచార్జి చేయడం అమానుషమని సీఐటీయూ జిల్లా నాయకులు మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటం ఆపేది లేదన్నారు.


శివరాంపల్లి వద్ద ఆందోళనలో అంగన్‌వాడీ టీచర్లు

అంగన్‌వాడీలకు న్యాయం చేయాలి

మణికొండ: దశాబ్దాలుగా చిన్నారులు, గర్భిణీలకు నిత్యం సేవలందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్. ఇందిర, కాంగ్రెస్ పార్టీ మణికొండ మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు బి.ఇందిర డిమాండ్ చేశారు. శుక్రవారం మణికొండ మున్సిపల్ కార్యాలయం ఎదుట గండిపేట మండల అంగన్‌వాడీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు సుధారాణి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్లు ధర్నా చేపట్టారు. అనంతరం వారు మున్సిపల్ కమిషనర్ కె. ఫల్గుణ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కౌన్సిలర్లు ఎల్.వందనానగేష్, శ్వేతారవికాంత్‌రెడ్డి, శ్రీకాంత్‌స్వామి, కో– ఆప్షన్ సభ్యులు జె.సిద్ధప్ప, జె.లక్ష్మీరాములు, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు బీరప్ప, నాయకులు ఆనంద్‌రావు, వేణు కుమార్, అంగన్‌వాడీ టీచర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.


తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న దృశ్యం

సకశేరుకాల ఆహారపు అలవాట్లలో మార్పులు తీసుకురావాలి


బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న అధికారులు

ఏజీవర్సిటీ: సకశేరుకాల ఆహారపు అలవాట్లలో మార్పులు రావాలని వాటి జనాభా తగ్గించడానికి తగిన కృషి చేయాలని చట్టాలకు లోబడి సకశేరుకా యజామాన్య పద్ధతులు ఉండాలని ఐసీఎఆర్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ ఎస్‌సీ దూబే అన్నారు. అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగం వార్షిక సమావేశం శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశాన్ని ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చర్ (ఐసీఎఆర్), ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. సకశేరుక చీడల యాజమాన్యానికి సంబంధించి దేశ వ్యాప్తంగా ఉన్న అనేక సంస్థలు గత ఏడాది కాలంగా చేపట్టిన పరిశోధన కార్యక్రమాలు, భవిష్యత్తు ప్రణాళికల గురించి దీనిలో చర్చిస్తారు. సకశేరుక చీడల యజామాన్యానికి సంబంధించి వివిధ ప్రాజెక్టులు సమన్వయంతో పనిచేయాలని ప్రత్యేక పరిశోధన ప్రాజెక్టులు చేపట్టాలని దూబే సూచించారు. సోలార్ ఫెన్సింగ్, అగ్రికెనాన్స్ వంటి పద్ధతులు తాము అమలు చేస్తున్నామన్నారు. చట్టాలకు లోబడి పర్యావరణాన్ని కాపాడుకుంటేనే పంటల సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. సకశేరుక చీడల యాజమాన్యానికి అనుసరిస్తున్న టెక్నాలజీలను కాలానుగుణంగా మార్చుకోవాలని రిజిస్ట్రార్ సూచించారు. ఈ సందర్భంగా వివిధ ప్రచురణలు, కరపత్రాల బ్రోచర్లని విడుదల చేశారు. రిజిస్ట్రార్ వెంకటరమణ, జాతీయ నెట్‌వర్క్ సమన్వయకర్త డాక్టర్ వీపీస్ చౌదరి, పరిశోధన సంచాలకులు రఘురామిరెడ్డి, సకశేరుక చీడల యాజమాన్యం విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రవిందర్‌రెడ్డి, విశ్వవిద్యాలంయ అధికారులు ఐసీఎఆర్ సంస్థల ప్రతినిధులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

స్మార్ట్ ఇండియా హ్యాకథాన్

శంషాబాద్ రూరల్: మండలంలోని వర్ధమాన్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం స్మార్ట్ ఇండియా అంతర్గత హ్యాకథాన్–2023 నిర్వహించారు. 57 సాఫ్‌వేర్ ట్రాక్, 17 హార్డ్‌వేర్ ట్రాక్ బృందాలు సృజనాత్మకత, సమస్య పరిష్కారాన్ని కనుగొనే నైపుణ్యాలను ప్రదర్శించారు. భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వశాఖ, ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జేవీఆర్ రవీంద్ర, ఉస్మానియా టీబీఐ సీఈఓ డాక్టర్ హఫీజ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ట్యూషన్‌కు వెళ్లిన బాలిక అదృశ్యం


అర్చన (ఫైల్)

శంషాబాద్: ట్యూషన్ వెళ్తున్నానని చెప్పి బయటికి వెళ్లిన ఓ బాలిక అదృశ్యమైన ఘటన ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై మన్యం తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని రుద్రాకాలనీలో నివసించే రమేష్ కుమార్తె అర్చన (15) స్థానికంగా ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి చదువుతోంది. ఈనెల 10న కాపుగడ్డలో ట్యూషన్‌కు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో అన్ని చోట్లా వెతికినా ఆచూకీ లభించకపోవడంతో కుటుంబసభ్యులు ఆర్‌జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

నేషనల్ డ్యాన్స్ ఫెస్టివల్ -2023


ట్రోఫీతో విద్యార్థులు

బండ్లగూడ: రాష్ట్ర ప్రభుత్వం భాషా, సాంస్కృతిక శాఖ (తెలంగాణ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 'కేసీఆర్ ఉండగా ప్రతి రోజు పండగ' అనే అంశంపై నేషనల్ డ్యాన్స్ ఫెస్టివల్–2023 పేరిట రాష్ట్ర వ్యాప్తంగా నృత్య పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఎస్ఎంపీ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభకనబరిచిన విద్యార్థులు బహుమతులు సాధించారు. ముఖ్యఅతిథిగా ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం, డాక్టర్ శ్రావణ్‌కుమార్, ఎస్.ఎన్.చారి, డాక్టర్ దైవజ్ఞశర్మలు హాజరయ్యారు. పాఠశాల చైర్మన్ పట్లోళ్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని, ప్రతిభను గుర్తించి ప్రొత్సహిస్తున్నామన్నారు.

శాంతియుతంగా నిమజ్జనాలు నిర్వహించుకోవాలి

శంషాబాద్: నిమజ్జన వేడుకలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని శంషాబాద్ ఏసీపీ రాంచందర్ రావు సూచించారు. పట్టణంలోని బేగంగార్డెన్‌లో శుక్రవారం నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మతసామరస్యంగా పండుగ వేడుకలను పూర్తి చేసుకోవాలన్నారు. శంషాబాద్ పట్టణ మతసామరస్యానికి వేదికగా ఉంటుందని, పండగలను కలిసిమెలిసి నిర్వహించుకుంటామని ప్రజలు పేర్కొన్నారు. ఆర్‌జీఐఏ సీఐ శ్రీనివాస్, శంషాబాద్ సీఐ శ్రీధర్, మున్సిపాలిటీ ఏఈ నరేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మయ్య తదితరులున్నారు.


మాట్లాడుతున్న శంషాబాద్ ఏసీపీ రాంచందర్‌రావు

ఉపాధ్యాయులకు సన్మానం


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పడమటి శ్రీధర్‌రెడ్డి


రాజేంద్రనగర్: శివరాంపల్లిలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురుపూజోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ పడమటి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ గురు పూజోత్సవంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏటా ఉపాధ్యాయులను సన్మానిస్తున్నామని వివరించారు. ఉపాధ్యాయులు కిషన్, అంజయ్య, జనార్దన్, రాజశేఖర్ రెడ్డి, నర్సింహ, రామ్మోహన్, సుధాకర్ తదితరులున్నారు.

రైతులకు రుణాల చెక్కుల పంపిణీ


రైతులకు చెక్కులను పంపిణీ చేస్తున్న చైర్మన్ శ్రవన్‌కుమార్‌గౌడ్

శంషాబాద్ రూరల్: రాష్ట్రంలో వ్యవసాయరంగాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని పాల్మాకుల సొసైటీ చైర్మన్ కె.శ్రవణ్ కుమార్‌గౌడ్ అన్నారు. మండలంలోని పాల్మాకుల సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు రుణాలను పంపిణీ చేశారు. 60 మంది రైతులకు రూ.50 లక్షల పంట రుణాలు అందజేసినట్లు చైర్మన్ ప్రకటించారు. దీర్ఘకాలిక రుణాల కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు సొసైటీ పరిధిలో 746 మంది రైతులకు రుణమాఫీ అయిందని, మరో 94 మందికి త్వరలోనే రుణమాఫీ అవుతుందన్నారు. వైస్ చైర్మన్ చంద్రశేఖర్, డైరక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, ప్రమోద్, నర్సింహ, గౌతం కుమార్, బాలయ్య, వెంకటయ్య, శంకరయ్య, ఈశ్వర్, కళావతి, మణెమ్మ, రాఘవేందర్, సీఈఓ రఘురాజ్ తదితరులున్నారు.

రక్తదాన శిబిరం



అత్తాపూర్: రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ డివిజన్‌లో బీజేపీ యువ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ సూరెడ్డి వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో తలసీమియా రోగుల కోసం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీజేపీ యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బైతి శ్రీధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అందిస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకం రాష్ట్రంలో అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆయుష్మాన్ భారత్‌ను తెలంగాణలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత, బీజేవైఎం రాజేంద్రనగర్ అసెంబ్లీ కో–కన్వీనర్ సిద్ధూ, నార్సింగ్ మున్సిపాలిటీ బీజేవైఎం అధ్యక్షులు సురేష్, రాజేంద్రనగర్ డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు రాకేష్, సందీప్‌రెడ్డి, రాహుల్‌రెడ్డి, అడికే శివశంకర్, రావుల జగన్ తదితరులున్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఐదుగురికి జైలు

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్‌తో పాటు లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 20 మందిని ఇన్‌స్పెక్టర్ బోస్ కిరణ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాజేంద్రనగర్ మూడో అదనపు ఎంఎం కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. నిందితుల్లో ఐదుగురికి జైలు శిక్షను విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. ఒకరికి 7 రోజులు, మరొకరికి 4 రోజులు, ముగ్గురికి 3 రోజుల చొప్పున జైలుశిక్ష విధించారు.

తాగి వాహనం నడిపిన వ్యక్తికి..

మణికొండ: అతిగా మద్యం సేవించి వాహనాన్ని నడిపిన వ్యక్తి ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో పట్టుపడటంతో అతడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా.. నిందితుడికి 4 రోజుల జైలుశిక్ష, రూ.7 వేల జరిమానా విధించారని నార్సింగి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈనెల 10న నార్సింగిలో తనిఖీలు చేపడుతుండగా.. షేక్‌బీర్ పాషా తన వాహనంపై అతిగా మద్యం తాగి ప్రయాణిస్తున్నాడు. పోలీసుల తనిఖీల్లో 419 పాయింట్ల డీడీ వచ్చిందన్నారు. వాహనాలు నడిపే సమయంలో ఎవరూ మద్యం సేవించవద్దని సీఐ సూచించారు.

బొజ్జ గణపయ్యకు జై.. !

రాజేంద్రనగర్ జోన్ పరిధిలో భక్తులు గణపయ్యలకు విశేష పూజలు నిర్వహిస్తున్నారు. సంకీర్తనలు , పారాయణాలు, చిన్న, పెద్ద తేడా లేకుండా నృత ప్రదర్శనలు గణపతి మండపాల్లో ఆకట్టుకుంటున్నాయి. పలుచోట్ల అన్నదానం, తీర్థప్రసాదాలను అందజేశారు.

– రాజేంద్రనగర్ జోన్ బృందం


వివేకానంద కాలనీలో సింహాచలం శాస్త్రి, ఏసీపీ భాస్కర్ తదితరులు


అత్తాపూర్ మణికంఠ భక్త సమాజ ఆధ్వర్యంలో అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ పులి యాదగిరి


అలకాపూర్ టౌన్‌షిప్‌లో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్


నార్సింగి వినాయక ఉత్సవాల్లో..


రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రవికుమార్


మార్కండేయనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు


పూజల్లో పాల్గొన్న మున్సిపల్ మేయర్ మహేందర్‌గౌడ్


పూజల్లో పాల్గొన్న భక్తులు